# తెలంగాణ కిరణం

శనివారం, సెప్టెంబర్ 14, 2024 | ప్రజల కోసం - మా అక్షరం | సంపుటి : 16 సంచిక : 117 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

**- ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బిఆర్ఎస్ - శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిదే**

**- డిజిపికి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**




**హైదరాబాద్,** ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు.కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి

2లో..

## హైదరాబాద్ సహా 4 జిల్లాలకు 'హైరిస్క్ అలర్ట్'

- డెంగ్యూ, చికున్ గున్యా కేసులు పెరిగే ప్రమాదం
- ఆయా జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక




హైదరాబాద్ అసలే వర్షాకాలం అందులోనూ మొన్నటివరకు భారీ వర్షాలతో వరదలు ముంచెత్తాయి. దీంతో ఒక్కసారిగా సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు ఆవరిస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే డెంగ్యూ, చికున్ గున్యా కేసులు కూడా రోజురోజుకు పెరిగిపోతుండటం ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఎస్హెచ్ఏ) కీలక వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్‌తో పాటు వరంగల్, సూర్యాపేట, ఖమ్మం జిల్లో డెంగ్యూ, చికున్ గున్యా కేసులు విపరీతంగా పెరిగే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ నాలుగు జిల్లాలు.. మొన్నటి భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితం కావటంతో వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ, చికున్ గున్యా కేసులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని టీఎస్హెచ్ఏ అంచనా వేసింది. ఈ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాధులు ప్రభలకుండా ఉండేలా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా పాటించాలని సూచించింది. అయితే టీఎస్హెచ్ఏ పరిశీలన ప్రకారం రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నప్పటికీ చికున్‌గున్యా కేసుల వ్యాప్తి ఎక్కువగా ఉందని తేలింది. ఫ్లూ ఏ, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్ఎస్వీ), ఎంటెరిక్ ఫీవర్ వంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా విపరీతంగా నమోదవుతున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ఆరోగ్య శాఖ నుంచి వచ్చిన డేటా ప్రకారం డెంగ్యూ కేసుల్లో గణనీయమైన పెరుగుదలను గుర్తించారు. ఆగస్టు 23ల తేదీన 4459 కేసులుండగా ఆగస్టు 30 నాటికి ఆ సంఖ్య 6242 కి చేరుకుంది. ఇందులో ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరితో పాటు ఖమ్మంలోని చాలా ప్రాంతాల్లో అత్యధిక కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌లోని కొందరు చికున్‌గున్యాను డెంగ్యూ అని తప్పుగా భావిస్తూ అనవసరమైన ఆందోళనకు గురవుతున్నట్టుగా పలువురు వైద్యులు చెప్తున్నారు. దానికి కారణం రెండు వ్యాధుల్లోనూ అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, దద్దుర్లు వంటి లక్షణాలు ఉండటమే కారణమని భావిస్తున్నారు. దీంతో ఎలాంటి టెస్టులు లేకుండా స్వయంగా నిర్ధారించుకోవటమే కాకుండా లక్షణాల ఆధారంగా స్వీయ చికిత్స కూడా చేసుకుంటున్నారు. ఫలితంగా కొందరిలో సమస్యలు జటిల

2లో..

## రైతులకు అండగా ఉంటాం మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన భూములను బీఆర్ఎస్ పాలనలో లాక్కున్నారని భూ బాధితులు మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ ముందు వాపోయారు. బడంగ్ పేట కార్పొరేషన్ మల్లాపూర్ లో వైయేఆర్ గార్డెన్ లో బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్ల రైతులతో సమావేశం అయ్యారు.కాసువాగు భూములకు దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా సాగు చేసిన భూములను లాక్కొని ప్రభుత్వ బిల్డింగ్స్, లేఅవుట్ వేస్తూ.. మా కుటుంబాలను రోడ్డు పాలు చేశారని బడంగ్ పేట, కుర్మల్ గూడ, గుర్రంగూడ దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థలాల పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపించకుండా సర్టిఫికెట్లతో సరిపెడుతున్నారని లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబు,

2లో..

## నా బలం 100 రెట్లు పెరిగింది

**- తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేలకు సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పొంది జైలు నుంచి బయటకు వచ్చారు. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ పెద్ద నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆప్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను నిజాయితీపరుడనని అందుకే దేవుడు తనకు మద్దతు ఇచ్చాడని అన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నా బలం 100 రెట్లు పెరిగిందన్నారు.
అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ " మిత్రులారా, నా జీవితం దేశానికే అంకితం. నా జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి రక్తపు చుక్క దేశం కోసం త్యాగం చేస్తాను. జీవితంలో చాలా కష్టపడ్డాను. భారీ పోరాటాలు చేశాను. జీవితంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ దేవుడు నన్ను అడుగడుగునా ఆదరించాడు. నేను సత్యవంతుడు కాబట్టి దేవుడు నన్ను ఆదరించాడు. ఇదే నిజం. కాబట్టి దేవుడు నన్ను కాపాడాడు. నా కోసం దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలలో ప్రార్థనలు చేసిన వారందరికీ ధన్యవాదాలు. బీజేపీ జైలులో నా ధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేకపోయింది." అని తెలిపారు.
ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఈరోజు నేను జైలు నుంచి బయటకు వచ్చాను. నా ధైర్యం వంద రెట్లు పెరిగింది. నా బలం వంద రెట్లు పెరిగింది. వారి జైలులోని మందపాటి గోడలు కేజ్రీవాల్ ధైర్యాన్ని బలహీనపరచలేవు. ఈ రోజు వరకు

2లో..

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

- ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం
- ఎమర్జెన్సీ రోజులను అమలవుతున్నాయన్న కెటిఆర్



**హైదరాబాద్,:** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను

2లో..

## నిమజ్జనానికి నిబంధనలు తప్పనిసరి

**- హైదరాబాద్ పోలీసుల కీలక ప్రకటన**



**హైదరాబాద్** గణేష్ నిమజ్జనం కోసం భాగ్యనగరం సిద్ధమవుతోంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పరిధిలో 15 వేలు, ఇతర జిల్లాల నుంచి మరో 3 వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారని చెప్పారు. మండపం నిర్వాహకులు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తున్నారని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదని అన్నారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులో నిమజ్జనం ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరో 8 వేల మంది సిబ్బంది నిమజ్జనం బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. అదే సమయంలో మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం ఉన్నందున మతపెద్దలతో సమన్వయం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 17న పబ్లిక్ గార్డెన్‌లో ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమం, పెరేడ్ గ్రౌండ్‌లో మరో కార్యక్రమం ఉందని సీపీ ప్రకటించారు. నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.
ఈ రూల్స్ తప్పనిసరి
ఒక విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి.. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను ఏర్పాటుచేయరాదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకుల వాడకం నిషేధం. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు. రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా

2లో..

## అరెకపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి మాపై దాడులు చేయించారు

**- తెలంగాణలో ఎమర్జెన్సీ పాలనా నడుస్తోంది**




హైదరాబాద్ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బ తినడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి ఇపుడు హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు? రేవంత్ రెడ్డి, డీజీపీ కాదా? అని ప్రశ్నించారు. కోకాపేటలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో

2లో..

## హైడ్రా తీరుపై హైకోర్టు అసంతృప్తి

- హైడ్రాను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- రేవంత్ రెడ్డి సర్కారుకు హైకోర్టు కీలక ఆదేశాలు
- తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా




**హైదరాబాద్** హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలను కూలుస్తూ సంచలనం రేపుతున్న హైడ్రా ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రాకు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ లక్ష్మి అనే మహిళ ఈ పిటిషన్ వేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ కూడా జరిగింది. పిటిషన్ లో జీవో 99ను పిటిషనర్ సవాలు చేశారు. జీహెచ్ఎంసీ చట్టాన్ని కాదని హైడ్రాకు విశేష అధికారాలు ఎలా ఇస్తారని పిటిషనర్ వాదించారు. కాబట్టి, హైడ్రా చట్టబద్ధతను రద్దు చేయాలని కోరారు. దీంతో హైకోర్టు ధర్మాసనం ఇందులో కౌంటర్ దాఖలు చేయాలని

2లో..

## విలసాగర్ అంగన్వాడి కేంద్రాలలో..
# పోషణ అభియాన్ "వారోత్సవాలు"



**బోయినిపల్లి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం విలేకరి):** బోయినీపల్లి మండలంలోని విలసాగర్ కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది నిర్వహించారు పోషక వార్షికోత్సవాల భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రక్తహీనత గురించి వివరించడం జరిగినది పండ్లు పాలు పోషణ పదార్థాలు తాజా కురగాయాలు తీసుకోవాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నుండి ఆరుసంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపాలని తల్లులను ప్రోత్సహించడం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ, రాజేశ్వరి, లక్ష్మీబాయి కవిత, వజ్రమ్మ, పిల్లతల్లులు, గర్భిణీ స్త్రీలు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

## నూతన ఏ ఎం సి డైరెక్టర్
# మోతె మైసయ్య సన్మానం



యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన మోతె మైసయ్య ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని రాజాపేట మండలం నమిలే గ్రామానికి చెందిన బెడ బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలోశుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు వానరాశి మదార్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీ ర్ల ఐలయ్య బెడ బుడగ జంగం నాయకులకు డైరెక్ట్ పదవిని ఎంపిక చేయడం ఇది ప్రజా పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు .ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెడ బుడగ జంగం అధ్యక్షులు వాన రాసి మదర్, ఉపాధ్యక్షులు మోతె భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మెతే వెంకటయ్య, వెంకటేశం, చంద్రయ్య, మల్లయ్య, బిక్షపతి,సమాధానం, ఎబ్రీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి సభ్యత్వ నమోదులో
# మండలాన్ని ముందుంచాలి

**- మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యాదర్శి మాడ వెంకటరెడ్డి**



**శంకరపట్నం, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం విలేకరి):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాలోనే శంకరపట్నం మండలాన్ని అగ్ర భాగాన ఉంచాలని జిల్లా ప్రధాన కార్యాదర్శి మాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ అధ్యక్షతన ప్రారంభించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాడ వెంకటరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతి బూతు నుండి 200 పైగా సభ్యత్వాలు చేపట్టాలని, సభ్యత్వం తీసుకోవాలనుకునేవారు 8800002024 ఫోన్ నెంబర్ కి మిస్ కాల్ ఇస్తే లింక్ వస్తుందని, ఆ లింక్ ద్వారా సభ్యత్వం సులువుగా చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం బిజేపి నాయకులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు కొమురయ్య, , మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు నరెందర్, కొయ్యడ అశోక్, సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు నిమ్మశెట్టి సంపత్ రావు, చెర్ల శ్రీనివాస్, పోతునూరి రాజు, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు కనకం సాగర్, చుక్కల శ్రీకాంత్, బిజిలి సారయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు, రాసమల్ల శ్రీనివాస్, రేమిడి రాజిరెడ్డి, కొయ్యెడ కుమారస్వామి, నాయకుకు దాసరి సంపత్, రెడ్డి శ్రీనివాస్, ఆడెపు నర్సయ్య, తిరుమల్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు







జగిత్యాల, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం ప్రతినిధి): ఇశ్రాయేలు తెలంగాణ రజక సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవివ్ నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ ఫోటోకు తెలంగాణ వాసులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం , దున్నేవాడిదే భూమి , భూమినాది - పండించిన పంటనాది మధ్యలో ని పెత్తనం ఏంటి అంటూ ఐలమ్మ చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమన్నారు. కంఠంలో ప్రాణముండగా నేను పండించిన పంట కానీ నా భూమికాని మీకు దక్కనివ్వను అంటూ నిజం నవాబుల తొత్తులైన భూస్వామ్య దొరలకు తిరగబడి తెలంగాణ రైతాంగ సాయుధ పోటాన్నీ రగిల్చిన నిప్పురవ్వ చాకలి ఐలమ్మ అని గర్వంగా ఉంది అని పేర్కొన్నారు. స్ఫూర్తిగా నిలిచిన నాయకుల వర్ధంతినీ స్మరించుకోవడం స్ఫూర్తిదాయకం అని సంఘ నాయకులు చట్ట మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకుడు బొంకూరి రాజేష్, మిత్రులు ముంబై నారాయణ , కొండయ్య, సత్యప్రసాద్ , తిరుపతి , శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, వి.రాజేష్, కే.లక్ష్మణ్, ఐ టి ఏ ఫౌండర్ మరుగు మహేష్, సంఘము ఉపాధ్యక్షుడు కె.రాకేష్,అశోక్, వివేక్ లు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు
# మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**పెబ్బేరు, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం):** విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఉదయం శ్రీరంగపూర్ మండలంలోని ఎస్సి వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో డార్మీటరీ ని పరిశిలించడంతో పాటు ఆహార పదార్థాల నిలువ రిజిస్టరు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల సామాగ్రి వచ్చినప్పుడు విధిగా మెస్ కమిటీ విద్యార్థుల సంతకాలు రిజిస్టరులో తీసుకోవాలని సూచించారు.వసతి గృహం ఆవరణలో ఉన్న గుంతలో నీటి నిల్వను గమనించిన కలక్టర్ ఉపాధి హామీ పని ద్వారా గుంతను పూడ్పించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.శేరిపల్లి శివారులో రంగసముద్రం నీటి ద్వారా దెబ్బతిన్న వ్యవసాయ పొలాలను పరిశీలించిన కలక్టర్ ఇటీవల అధిక వర్షాల వల్ల రంగశముద్రం నుండి నీటి విడుదల ద్వారా దిగువన ఉన్న పంట పొలాల్లో జరిగిన నష్టాన్ని కలక్టర్ పరిశీలించారు. రంగాసముద్రం నుండి నీటి విడుదల జరిగినప్పుడు దిగువన నిర్ణీత కాలువ లేకపోవడం వల్ల నీరు పంట పొలాల వెంట అధికంగా పారడంతో పంటలు కొట్టుకుపోతున్నాయని రైతులు కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ద్వారా సర్వే చేయించి పరిష్కార మార్గాలు చూస్తామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలక్టర్ ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్త పోస్టు గత మూడు సంవత్సరాలుగా ఖాలీగా ఉన్న విషయాన్ని గ్రామస్తులు కలక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు. రంగాపూరు ఘాట్ వద్ద పోలీస్ పహారా పెట్టండి. వినాయక నిమజ్జనానికి రంగపూర్ ఘాట్ వద్దకు తీసుకువస్తే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఎంపీడీఓ ను ఆదేశించారు. పెబ్బేరు వనపర్తి రహదారి విస్తరణ పనులు ప్రారంభించండి పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణ పనులు రోడ్డు పై నుండి విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాల్సి ఉండటంతో విస్తరణ పనులు ఆగిపోయినట్లు మున్సిపల్ కమిషనర్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. పరిశీలించిన కలక్టర్ విద్యుత్ స్తంభాలు మార్చేందుకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ నుండి సగం ఇవ్వాలని మిగిలిన సగం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి ఇవ్వనున్నట్లు తెలిపారు. వారం లోపల రోడ్డు విస్తరణ పనులు పునఃప్రారంభం కావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.పెబ్బేరు మున్సిపాలిటీ లో ఉన్న మహాత్మ జ్యోతి భా పాపులే బి.సి. బాలికల గురుకుల పాఠశాలను కలక్టర్ సందర్శించారు. ఆహార పదార్థాల రిజిస్టరు ను పరిశీలించిన కలక్టర్ స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు విధిగా తీసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలకు 460 మంది విద్యార్థిని లు ఉన్నారని, డార్మెటరీ, తరగతి గదులు ఒకే చోట ఉండటం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, వర్షాకాలంలో గదులు వర్షపు నీటితో కురవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో భవనంలోకి మార్చవలడిందిగా ప్రిన్సిపాల్ కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలక్టర్ మంచి భవనం చూసి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నీ సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలక్టర్ ఏ.ఎన్ సి.ఈ.డి.డి. రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి త్రైమాసికంలో నమోదు చేసిన గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సమయానికి వైద్యం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవం జరిపించే విధంగా చూడాలని సూచించారు. పెబ్బేరు మండల అభివృద్ధి అధికరి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎలక్టరల్ రోల్ ప్రకటనను పరిశీలించిన కలక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడిఓ కార్యాలయంలో తనిఖీ చేశారు. జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నాయా అని పరిశీలించారు.

పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, శ్రీరంగాపూర్, పెబ్బేరు తహశీల్దార్లు, ఎంపీడీఓ, డిప్యూటీ డి.యం అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవలిక, మెడికల్ ఆఫీసర్, పాటశాల ఉపాధ్యాయులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగులకు " పదోన్నతులు"

**వేములవాడ, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు శుక్రవారం రోజున పదోన్నతులు పొందారు. రాజన్న ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్ లు గా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు, పోల్సాని రాజు, రాకేష్, గుడిపల్లి రమణ, మేకల వెంకటేష్, కనకదుర్గ లకు జూనియర్ అసిస్టెంట్ గా శుక్రవారం రోజున ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈ ఓ లు శ్రవణ్, శ్రీనివాస్ లతో పాటుగా, పర్యవేక్షకులు పూజిత, కూరగాయల శ్రీనివాస్, పురాణం వంశీ, తదితరులు ఉన్నారు.



# మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్, 13(తెలంగాణ కిరణం ప్రతినిధి):** హైదరాబాద్ హయత్ నగర్ లోని ఆర్ టీ సి కాలనిలో ఉన్న ఎస్ వి కన్వె న్షన్ లో శుక్రవారం నిర్వహించిన మదర్ డైరీ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు మదర్ డైరీ డైరెక్టర్ లు గెలుపొందారు.ఇప్పటికే 9 మంది డైరెక్టర్లు ఉండగా అందులో ఆరుగురు డైరెక్టర్లు టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాగా మరో ఇద్దరిని డైరెక్టర్ గెలిపించుకొని చైర్మన్ పదవి దక్కించుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ నేతలు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఇప్పటికే మూడు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు డైరెక్టర్లుగా ఉండగా కొత్తగా ఆరుగురు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గెలిచారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన మార్కు రాజకీయంతో 150 మందికి పైగా చైర్మన్ లను క్యాంపుకు తరలించి నేరుగా పోలింగ్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి అందరిని గెలిపించుకున్నాడు. మొత్తం ఆరు డైరెక్టర్ల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కల్లేపల్లి శ్రీశైలం 222, గుడిపాటి మధుసూదన్ రెడ్డి 229, పుప్పాల నర్సింలు 181, బత్తుల నరేందర్ రెడ్డి 177, రుద్రాల నరసింహారెడ్డి 242, మండలి జంగయ్య 237 ఓట్లు రాగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒగ్గు బిక్షపతికి 71, సోమిరెడ్డి 76, సంధిలా భాస్కర్ గౌడ్ 104, కొండల్ రెడ్డి 112, గణేష్ 34, ఎడ్ల రామ్ రెడ్డి 68, ఓట్లు వచ్చాయి. మొత్తం 297 మంది పాల చైర్మన్లు ఓటర్లుగా ఉండగా మధ్యాహ్నం ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి ఫలితాలను వెల్లడించారు. గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ గా ఎన్నుకునేందుకు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో అధిష్టానం ఆదేశాలతో శనివారం పాలకవర్గం నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న మదర్ డైరీ ని గట్టెక్కిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు మదర్ డైరీ



పరిస్థితిని తీసుకెళ్లి వాటి రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తూ సంస్థ అభివృద్ధికి మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.

# కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

**- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ యాదవ్**



**కరీంనగర్, సెప్టెంబర్13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ యాదవ్ మండిపడ్డారు. ఎన్నికల్లో భార్య బిడ్డలను ముందు పెట్టి, గెలిస్తే జైత్రయాత్రకు లేదంటే శవయాత్రకు రండి అంటూ వాక్యాలు చేసిన నువ్వు... ఈరోజు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడుతూ మహిళను కించపరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ,బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతున్నానని వాటిని వేసుకోవాలని ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ యాదవ్ తీవ్రంగా మండిపడుతూ మహిళలను కించపరిచేలా మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. అదే విదంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న ఎస్ ఐ రజనీకర్



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఆలేరు ఎస్సై రజనీకర్ శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పై జరిగిన దాడిని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు వారిని పరామర్శించి దాడి చేసిన అరికెపూడి గాంధీ ఎమ్మెల్యే పై అత్యా యత్నము కేసు నమోదు చేయాలని సిపి ఆఫీస్ ముందు శాంతియుతంగా ధర్నా చేయగా వారిని అక్రమంగా అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ తరలించి నారు కావున టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు పిలుపునివ్వకున్నా ఈరోజు అక్రమంగా ఆలేరులో స్థానిక పోలీసులు ముందస్తుగా మమ్ములను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినారు కావున రేవంత్ రెడ్డి రాచరిక పాలన కు చరమగీతం పాడాలని ప్రజలను కోరుతున్నాం అరెస్టు అయిన నాయకులు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ కొలుపుల హరినాథ్ మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి.కొఆప్షన్స్ సభ్యులు ఎండీ రియాజ్ జిల్లా నాయకులు పట్టణ రైతు అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య యువజన విభాగం సెక్రటరీ జనరల్ జింకల భరత్ యాదవ్ వార్డు అధ్యక్షులు కోనాపురం నాగరాజు ఎండి ఫయాజ్ గూడెపు మాధవ్ అంగడి బిక్షపతి జూకంటి రవి మధుసూదన్ కందుల టింకులను అరెస్టు చేశారు.

## గార్డియన్ స్కూల్లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**- అన్నదాత రామ్ ప్రశాంత్**




జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని, గార్డియన్ స్కూల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రామ్ ప్రశాంత్, పాఠశాలకు హాజరైన 200 మంది విద్యార్థులకు అన్నదానం చేశాడు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్త పత్తి తీసుకవచ్చిన రైతును సన్మానించిన మార్కెట్ కార్యదర్శి





జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : శుక్రవారం రోజున రైతు గాండ్ల మొగిలి, ఇల్లందకుంట గ్రామం, అను అతను, కొత్త పత్తి (2) బస్తాలు, సాయికృష్ణ ట్రేడర్స్ ఆర్తి మరియు కమిషన్ మార్చట్ జమ్మికుంట వారి వద్దకు అమ్మకానికి తీసుకరావడం జరిగింది. ఇట్టి పత్తిని నిఖిల్ కాటన్ ట్రేడర్స్ వారు 7119/- రూపాయలుకు కొనుగోలు చేయడం జరిగింది. కొత్త పత్తి తీసుకవచ్చిన రైతును, మార్కెట్ కార్యదర్శి సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం మరియు ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది, ఖరీదుదారులు, ఆర్తిదార్లు, గుమస్తాలు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు జయప్రదం చేద్దాం

**- దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన నేతలు**





**హైదరాబాదు సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం):** రవీంద్రభారతిలో జరిగే 27 దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు తెలిపారు. శుక్రవారం నాడు తిరుమలగిరి తహసిల్దార్ అశోక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి పరశురామ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్, కంటోన్మెంట్ బోర్డు సభ్యులు ప్యారసాని శ్యామ్ కుమార్, చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రధాన కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి జర్నలిస్టు 27న రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘురాజు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడం ప్రభుత్వం ధ్యేయం

**- అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**



**గద్వాల అల్లంపూర్ సెప్టెంబర్ 14 (తెలంగాణ కిరణం):** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. వ్యవసాయపరంగా, విద్యాపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు ఆయన తెలిపారు. తాను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా




ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సస్యశ్యామలం అయితే తెలంగాణ యావత్తు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కృష్ణ తుంగభద్ర నదుల మధ్యన ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు లక్షల పైన ఉన్న రైతులకు సాంకేతికంగా పొరపాటు జరిగిన రైతులకు రేషన్ కార్డు లేని రైతులకు ఈ నెలాఖరులోపు రుణమాఫీ చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులలో ఇప్పటి వరకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడానికి 31 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు. రైతన్నను, నేతన్నను రెండు కళ్ళుగా చూసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేనేత కార్మికులకు 30 కోట్లు మాఫీ చేసిందన్నారు. ఈసారి పంటవేసిన రైతులకే రైతు భరోసా అందిస్తామని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో అనేక మంది రైతులు నష్టపోయారని రాష్ట్రంలో కూడా రైతులు నష్టపోయిన సమగ్ర నివేదిక తెప్పించి న్యాయం చేస్తామని అన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి ఆదుకుంటుందని మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా గద్వాల సీడ్ ప్రత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్నందున ముఖ్యమంత్రితో చర్చించి ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. తుమ్మెళ్ళ ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ను త్వరగా నిర్మించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిసారిస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిహారం ఉద్యోగం అందేలా చూస్తామన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లు ఉత్పాదకకు మిషనరీలు ఇతర ఏర్పాట్లు చేయించి వచ్చే సంవత్సరం వరకు ప్రారంభించి ఇక్కడ నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటలు పెంచడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ. 1.50 లక్షల ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులు విరివిగా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు.

మారుతున్న కాలాన్ని బట్టి రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. ప్రజలకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. అలంపూర్, ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఆర్డిఓ రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రసాదరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

**- హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల యోహాన్, అయిత రాధాకృష్ణ**



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల యోహాన్, అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ ఆదివారం రోజున, ఎల్ఐసి ఎంజెట్ల భవన్, గణేష్ నగర్ టు కోతి రాంపూర్ ఏరియాలో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో, యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్, సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్, ఇల్లందకుంట గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో, గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఇందులో భాగంగా, శుక్రవారం రోజున, ఉదయం 10:30 నిమిషాలకూ నిత్య పూజ అనంతరం, నానారకాల పువ్వులతో సహస్రనామార్చన, బాలాజీ భజన బృందం గుండేడు వారిచే భజన కార్యక్రమం, మహిళా మనులచే కుంకుమ పూజలు, తదుపరి తీర్థ ప్రసాదం వితరణ, అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగినది. అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థన్ అధ్యక్షుడు కాసం నగేష్, ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్, ట్రెజరర్ దొడ్డ వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుడు కండెం వేణుగారు, గుడివాడ వెంకట సతీష్, గుండా కేదారి, చందా శ్రీనివాస్, మాడిశెట్టి రాంబాబు, కంభంపాటి శివ శంకర్, కొమురవెల్లి శివకుమార్, గుండా అన్వేష్, కాసం శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ కౌశిక లత



**(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం పట్టణంలోని 1 , 21 , 22 డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ రాంనగర్ , భీమయ్య కాలనీ , సీనియర్ సిటిజన్ హాల్ , కాకతీయ నగర్ , విద్యుత్ నగర్ శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల మండపాలను దర్శించుకున్న 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వివిధ మండపాల శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ గణేష్ ఉత్సవ మండపాల కమిటీ సభ్యులు బాబు , శ్రీనివాస్ , మహేందర్ , శ్రీనివాస్ , లక్ష్మన్ , రాకేశ్ , బొనగిరి కుమార్ , కొమురయ్య మరియు 1 వ డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీను , కౌశిక భరత్ , దారంగుల కుమార్ , కుక్క గంగా ప్రసాద్ , గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై చేతుల మీదుగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రం ఆవిష్కరణ



మహబూబ్నగర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం): బాలానగర్ : ఈనెల 27వ తేదీన హైదరాబాద్లోని రవీంద్రభారతిలో దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్ర చైతన్య సభ కరపత్రాన్ని బాలానగర్ ఎస్సై తిరుపాజి చేతుల మీదుగా ఆవిష్కరింప జేయడం జరిగిందని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చైతన్య సభలో వివరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే దళిత జర్నలిస్టుల హక్కుల కోసం వారి న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర చైతన్య సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జగత్ ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరన్నపల్లి మాజీ సర్పంచ్ రాజు, నాయకులు ఆరెల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుని పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఐఎంఎ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్ష కార్యదర్శులు**



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : వైద్యుని పై జరిగిన దాడిని, జమ్మికుంట, హుజూరాబాద్ ఐఎస్ఏ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు. పెద్దపల్లి జిల్లాలో, వైద్యుని పై జరిగిన దాడిని, జమ్మికుంట, హుజూరాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అంకం సుధాకర్, డాక్టర్ ఉడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

# పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలో, జమ్మికుంట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా, ప్రతి ఏటా అసోసియేషన్ ఆధ్వర్యంలో, గణపతి ని స్థాపించడం జరుగుతుందని, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, ఎస్సై ఆరోగ్యం లు హాజరై ప్రజలకు భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజమౌళి మరియు రైస్ మిల్లు మరియు కాటన్ మిల్లు వ్యాపారస్తులు దిండుగాల మల్లయ్య, వోల్లాల మల్లన్న, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు. జమ్మికుంట లారీ అసోసియేషన్ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య, ప్రెసిడెంట్ రామస్వామి, జనరల్ సెక్రెటరీ రియాజ్, సెక్రెటరీ గుండారపు రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ జంట్యాల రాజేందర్, కోశాధికారి అమృత కోటేశ్వర్, లారీ యజమానులు డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

**- హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల యోహాన్, అయిత రాధాకృష్ణ**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల యోహాన్, అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ ఆదివారం రోజున, ఎల్ఐసి ఎంజెట్ల భవన్, గణేష్ నగర్ టు కోతి రాంపూర్ ఏరియాలో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో, యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్, సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం ప్రతినిధి):మేడ్చల్ పరిధిలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ముగింపు




జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : 68వ ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జమ్మికుంట మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు మరియు బహుమతి ప్రధానోత్సవం, జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ కోరుకంటి రవి, ట్రస్మా మండల అధ్యక్షులు సంపత్ రావు, బాలుర హెచ్ఎం సదానందం, జమ్మికుంట ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీలత, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ సుధాకర్, టిజిపిఈటిఎ అధ్యక్షులు సొల్లు సారయ్య, మరియు వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ సిఐ రవి మాట్లాడుతూ, పిల్లలు చదువుతోపాటు తప్పకుండా శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని, అందుకుగాను ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ఆటలలో పాల్గొనాలని సూచించారు. తర్వాత మండల స్థాయిలో పాల్గొన్న మొదట మరియు రెండవ బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# నాలుగు రోజులు మార్కెట్ కు సెలవు



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : జమ్మికుంట పత్తి మార్కెట్ లో, శుక్రవారం రోజున, 08 వాహనాలలో, 98 క్వింటాళ్లు విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 7,900, మాడ్రన్ ధర రూ. 7,900, కనిష్ట ధర రూ. 7,900 గా నమోదైంది. 01 రైతు, 01 క్వింటాళ్ల కాటన్ బ్యాగ్స్ పత్తిని తీసుకురాగా, గరిష్ట ధర రూ. 7,119, మాడ్రన్ ధర రూ. 7,119, కనిష్ట ధర రూ. 7,119 గా నమోదైనట్లు కార్యదర్శి పేర్కొన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. శనివారం రోజున వారంతపు మార్కెట్ యార్డ్ కు సెలవు. ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు. సోమవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా, ఆర్తిదారుల కోరిక మేరకు మార్కెట్ కు సెలవు ప్రకటించానైనది. మంగళవారం రోజున మార్కెట్ కు మిలాద్ - ఉన్ - నబి సందర్భంగా సెలవు. బుధవారం రోజున ప్రారంభం అవును అని మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

# మండల స్థాయి పోటీలలో,. విద్యోదయ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం




**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** శుక్రవారం రోజున, జమ్మికుంట మండలంలోని, స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్లో జరిగిన అండర్ -14, అండర్ - 17 పాఠశాల మండల స్థాయి పోటీలలో, విద్యోదయ విద్యార్థులు సాధించిన విజయాలు 200 మీటర్ల పరుగు పందెం (అండర్ 14) ప్రథమ స్థానం కే. సాత్విక్, 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 14) ప్రథమ స్థానం ఎం. హేమంత్, 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 17) ప్రథమ స్థానం డి. శ్యాంసుందర్, షాట్ పుట్ (అండర్ 17) ప్రథమ స్థానం ఎం సిద్ధార్థ, లాంగ్ జంప్ (అండర్ 17) ద్వితీయ స్థానం ఎం నవదీప్, డిస్క్ త్రో (అండర్ 17) ద్వితీయ స్థానం ఎ.సింధూజ, కబడ్డీ (అండర 14) ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది స్థానాలు, అందులో ఐదు ప్రథమ స్థానాలు, మూడు ద్వితీయ స్థానాలు విద్యోదయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్ యేబూషి జ్యోతి, డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి, విద్యార్థులందరినీ అభినందించారు. ఇక ముందు కూడా ఇలాంటి విజయాలను సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.

# గురుకుల విద్యార్థుల ప్రభంజనం



వీణవంక, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : అత్యుత్తమ ప్రతిభ కనపరచిన మహాత్మ జ్యోతిబాపూలే, వెనుకబడిన గురుకుల పాఠశాల (బాలుర) వీణవంక లోకేటెడ్ హుజురాబాద్ విద్యార్థులు, అండర్-17 మరియు అండర్-14 విభాగంలో, మండల స్థాయి ఆటల పోటీలో 8 బంగారు పతకాలు సాధించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, 100 మీటర్ల, పరుగులో మరియు షార్ట్ పుట్ విభాగం లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రిన్సిపల్ ఎం సంపత్ సార్ మాట్లాడుతూ, క్రీడలతో పాటు చదువులలో కూడా ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. వీరిని ఇంతటి ఘన విజయానికి తోడ్పడునటువంటి పి ఈ టి భరత్ కుమార్ ని, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

**- ఇంగిలే రామారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్**



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 50 సంవత్సరాలుగా ఉద్యమమే ఊపిరిగా పోరాటాలు చేస్తూ, బీసీల కోసం సంక్షేమ హాస్టల్లో, విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్, స్కాలర్షిప్ కోసం నిత్యం బీసీల అభివృద్ధికి పోరాడే ఉద్యమ సూర్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 70వ జన్మదినం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంగిలే రామారావు, స్థానిక డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపు కోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉద్యమ సూర్యుడు బీసీ ల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని, ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎండి సలీం పాషా, కుమార్, సునీల్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి కుంకుమ పూజలు



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కొత్తపల్లి గ్రామంలో గల వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో, మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో, ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి, ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి, ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో, వినాయక సేవా సమితి నిర్వాహకులతో పాటు మహిళా మణులు, భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

**సిరిసిల్ల, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం రెండో వార్డు శాంతినగర్ కాలనీలోని రోడ్డు సక్రమంగా లేకపోవడం వర్షాకాలంలోని కాలనీవాసులకు ఇబ్బందిగా ఉన్నదని వార్డులోని పందులు సంచరించడం మరో సమస్య వర్షాకాల సమయంలో రోడ్డు మీద నీరు నిలువ కావడం తోపాటు ప్రజలకు విషపూరితమైన జ్వరాలు డెంగ్యూ మలేరియా వాటితో బాధపడుతున్నా రని.గత ప్రభుత్వం పందుల కొరకు రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. అయినప్పటికీ వాటిని ఎరుకల వాళ్ళు కాలనీలో విచ్చలవిడిగా వదిలిపెడుతున్నారు. కాలనీవాసులకు ఇప్పటివరకు మున్సిపల్ నుండి నీరు సరఫరా లేదని మిషన్ భగీరథ నీళ్ల కూడా అందడం లేదని తెలిపారు. కాలనీలోని రోడ్డు మరమ్మతు చేయించి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడగలరని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాబేర, గణేష్, మాధవి, హరీష్, పోశెట్టి, దామోదర్, సత్తయ్య, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఛరిత్రను పాఠ్యపుస్తకాలలోచేర్చాలి



**(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి:** సెంటనర కాలనీ లో బిజెపి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాలలో చేర్చాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మోలుమురి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం సెంటినరీ కాలని లో విలేకరులతో మాట్లాడుతూ నిజాం నవా బ్ రజాకార్ల నుండి హైదరాబాద్ కేంద్రంగా నిజాం సంస్థానం ఉండేది దానిలో భాగంగా మహారాష్ట్రలోని నాలుగు జిల్లాలు కర్ణాటక నుండి మూడు జిల్లాలు ఉండేవి అక్కడి రాష్ట్రాలు ఎప్పటినుండో సెప్టెంబర్ 17న అధికారికంగా చేస్తుంది తెలంగాణ వచ్చిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ సెప్టెంబర్ 17 చరిత్రను కాల రాసింది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా కొంతమేర ముందుకు వచ్చింది కానీ అప్పటి ఉద్యమం నిజాం నవాబ్ ఆగడాలు చెప్పడంలో రెండు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి అణగారిన వర్గాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ప్రతిఫలాలు అందరి దక్కేలా చూడాలని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన దినోత్సవం మార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలలో చేర్చి భవిష్యత్ తరాలకు తెలంగాణ చరిత్ర తెలియజేయలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని యూత్ గణపతిని దర్శించుకున్న ఏసిపి రమేష్



**(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ లో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘననాథుడిని గోదావరిఖని ఏసిపి మడత రమేష్, టూ టౌన్ సిఐ ప్రసాద్ శుక్రవారం దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను వశీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి తో పాటు భవాని యూత్ నిర్వాహకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజ నిర్వహించి, అన్నదాన కార్యక్రమం

**- ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం ప్రతినిధి):127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ విజయనగర్ కాలనీలో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రియాజ్, మల్లం శ్రీనివాస్ గౌడ్,బాలు నేత, మురళీకృష్ణ, బాబు మియా, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ లోని అపురూప కాలనీ లో నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, నాగి రెడ్డి, జగదీష్, బాలాజీ, కరణ్ , రాజు చరీ, చంద్రశేఖర్, రాజశేఖర్, ఎం ఎన్ ఆర్ గౌడ్, తులసి ,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**- ప్రజా పాలన పేరిట నిరంకుశ పాలన**



**ధర్మపురి, సెప్టెంబర్ 13 (తెలంగాణ కిరణం విలేఖరి):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి, బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల అరెస్టు కు నిరసనగా ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న ధర్మపురి బీఆర్ %శ్రీ%ఎస్ నాయకులను ముందస్తుగా ధర్మపురి ఎస్సై మహేష్ అధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ యస్ మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి. రాజేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని నిరంకుశ ప్రభుత్వం అని విమర్శించారు. ప్రజాపాలన పేరిట పోలీస్ రాజ్యం నడుపుతున్నారని అడుగడుగునా అక్రమ అరెస్టులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం ప్రారంభం అవుతుందని జోశ్యం అని చెప్పారు. అరెస్టు చేసినవారిలో మొగిలి శేఖర్, ఎడ్ల చిట్టిబాబు, ఆకుల రాజేష్, స్తంభంకాడి మహేష్, మురికి శ్రీనివాస్, తరాల్ల కార్తీక్, జెట్టి రాజన్న తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి మత్స్య గాంధీ యోజన పథకం అవగాహన సదస్సు



**(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం కార్పొరేషన్ ఆరో డివిజన్ జంగాలపల్లి గ్రామంలో శుక్రవారం ప్రధానమంత్రి మత్స్య గాంధీ యోజన పథకం గురించి కేంద్ర ప్రభుత్వ సహకారక సంస్థ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేటివ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్యగాంధీ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ పూల బోయిన భూమయ్య పెద్దపల్లి మస్య గాంధీ ఇంచార్జ్ పద్మ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ సంపత్ పాల్గొని లబ్ధిదారులకు మార్గదర్శకాలు చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సహకార సంస్థ కోపరేటివ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఇన్చార్జి శ్రీనివాస్ ను శుక్రవారం గౌతమి నగర్ లో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ శాలువాతో సన్మానించారు.

# రవీందర్ యాదవ్ కు గవర్నర్ "ప్రశంసలు"

**- సేవా కార్యక్రమాలపై జిష్ణుదేవ్ వర్మ ఆరా**

**- భవిష్యత్ లో తాను సైతం పాల్గొంటానని హామీ**

**- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత, తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్, తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత రవీందర్ యాదవ్ ను ప్రశంసించారు. తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ తరుపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు తాను కూడా పాల్గొంటానని రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. శుక్రవారం సోమాజిగూడలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పేద వారికి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. గవర్నర్ సైతం ఆసక్తిగా సేవా కార్యక్రమాలను, పేదలకు చేస్తున్న మంచిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని, వారికి రవీందర్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ కితాబిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి తనకు సైతం ఉంటుందన్నారు.



రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో.. మొదటి సారి రాజకీయ రౌడీలా వ్యవహారం

**- వీళ్లు ప్రజలకు న్యాయం చేస్తారా..?**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** ప్రజా సమస్యలను గాలికి వదిలి, వీధి రౌడీలా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే అరకపూడి గాంధీ వెంటనే రాజీనామా చేసి ,నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పి ఆయన వైఖరి ప్రజలకు తెలియపరచాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ కొండాపూర్ మసీదు బండ పార్టీ కార్యాలయంలో గత రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఆడుతున్న హైడ్రామా మీద రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ సమక్షంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,బి.ఆర్.ఎస్ రెండు ఒక్కటే నని డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని దుయ్యబట్టారు, గాంధీ అని పేరు పెట్టుకుని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని , విశ్వాసాన్ని తుంగలో తొక్కుతూ అధికారమే పరమావధిగా, అభివృద్ధి అనే సాకుతూ పలుమార్లు పార్టీలు మారుతున్న ఎమ్మెల్యే గా పెరుగాంచారని, మీరు కాంగ్రెస్ పార్టీలోకి మారారని ప్రజలందరికీ తెలుసు,ప్రతిపక్ష హోదా లో ఉన్న వారికి కల్పించే ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి మీ లాంటి నిబద్ధత లేని, ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని తుంగలోకి తొక్కే వారికి కాంగ్రెస్ పార్టీ కేటాయించడం ,దానిని సమర్ధించేందుకు అధికార పార్టీ పడుతున్న పాట్లు ఎంతవరకు సమంజసం అని అన్నారు, ప్రశాంతంగా ఉన్న శేరిలింగంపల్లిలో చేసిన తప్పును తప్పుదోవ పట్టించేందుకు ఒక రౌడీలా, గూండాగిరి చేస్తూ ప్రజాప్రతినిధి ఇళ్లపై దాడికి దిగి, అసభ్య పదజాలంతో దుషణలకు దిగి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిన తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు, గత పదేళ్ల పాలనలో కేసీఆర్ తమ మనుగడకు ముప్పు పొంచినప్పుడల్లా.. ఒక సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మరో సమస్యను తెరపైకి తీసుకురావడం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్, బీఆర్ఎస్ అడుగుజాడల్లో నడుస్తూ డ్రామాలు కొనసాగిస్తోంది,కేవలం అధికారమే లక్ష్యంగా రాజకీయ ప్రతీకారమే ఆలోచనగా ఫక్తు రాజకీయాలను నడుపుతూ తెలంగాణ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాయి, నాడు కేసీఆర్ పాలనలో అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చుడు చర్యలకు దిగింది.. అయితే, అసలు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో విఫలమైంది,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే హైడ్రా పేరుతో కూల్చివేతల కార్యక్రమానికి రేవంత్ సర్కారు హైడ్రామా చేస్తోందని, తమది ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల ఊసెత్తదు. గ్యారెంటీలను గ్యారెంటీగా ఎప్పుడు అమలు చేస్తుందో చెప్పదు,ప్రతిసారీ పరిస్థితులకు సంబంధం లేని, సమస్యలకు ముడిపడని విషయాలను తీసుకొచ్చి నానాయాగీ చేయడం, విజయవంతంగా దానిని పక్కదారి పట్టించి జవాబు చెప్పకుండా బయటపడి ఊపిరి పీల్చుకోవడం.. ఇదే కాంగ్రెస్ తంతు,తరచూ ఒక కొత్త నాటకానికి తెరలేపి, జనాన్ని మెప్పించాలని విఫలయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడ, ప్రజా సమస్యలు పరిష్కరించలేక, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక, పార్టీ హైడ్రా, ఫిరాయింపుల రభస సృష్టించి పాలనా వైఫల్యాలు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు,తొమ్మిది నెలలుగా హామీలను అమలు చేయలేక రోజుకో కొత్త రాజకీయ నాటకానికి తెరదీస్తూ, హైడ్రా పేరుతో కొంతమంది పెద్దలు, ప్రత్యర్థి నాయకుల నిర్మాణాలు కూల్చుతూ, విపరీత ధోరణిలో ఆరోపణలు, ప్రత్యారోపణలకే పరిమితమవుతూ, ప్రజలను మభ్యపెట్టడమే తన పంథాను కొనసాగిస్తోంది, రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ సక్రమంగా అమలుచేయలేదు. ఆంక్షల పేరుతో లక్షలాది మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టారు. రైత భరోసా అమలు చేయలేదు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా తిప్పలపెడుతున్నారు. పైగా రైతుల నుంచి వ్యతిరేకత రాగానే హైడ్రామా మొదలుపెట్టారని, 6 గ్యారంటీలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త డ్రామా, రోజుకో కొత్త వేషాన్ని తెరపైకి తీసుకురావడం కాంగ్రెస్–బీఆర్ఎస్ బంధాన్ని మరోసారి నిరూపిస్తోందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజాభ్యుదయానికి ఉపయోగించ కుండా రాజకీయ స్వప్రయోజనాలకు, వేధింపు లకు, సాధింపులకు ఉపయోగించాలని చూస్తే ప్రజలు క్షమించరు.ప్రజల ఓట్లతో గెలిచి, ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఇద్దరు ప్రజాప్రతినిధులు హద్దులు దాటి, కుసంస్కారంగా విమర్శలు చేసుకోవడం సమాజానికి అవమానం,ఇటువంటి వారిని ఎన్నుకున్నందుకు ప్రజలు అసహ్యించుకుంటున్నారు, రాజకీయాల్లో ప్రతిసారి నాటకాలకు ఓట్లు పడుతాయనుకోవడం, ప్రజలు నమ్ముతారనుకోవడం భ్రమే.. అటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం. అధికార పార్టీ ప్రజాసమస్యలను సామరస్యంగా పరిష్కరించడంపై, అభివృద్ధి పథకాలపై దృష్టి పెట్టి ప్రజల మెప్పు పొందాలి,ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజామద్దతుతో పోరాడాలి. సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి. అంతేకాని ఇటువంటి సంస్కృతి సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు,దఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు , కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ ,అరుణ్ కుమార్ వేణుగోపాల్ యాదవ్ అధికార ప్రతినిధి,కేశవ్ ,నరసింహ చారి, ఆంజనేయులు సాగర్, కె.పద్మ, వరలక్ష్మి, రేణుక, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి ,సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఓటర్ ముసాయిదా జాబితాలో సవరణకు అవకాశం

**ధర్మపురి, సెప్టెంబర్ 13, (తెలంగాణ కిరణం విలేఖరి):** గ్రామపంచాయతీ ఎన్నికలను



పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ వార్డుల వారీగా ఓటర్ జాబితాను ప్రచురించిందని మండల అభివృద్ధి అధికారి రవీందర్,ఎంపీఓ నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ వార్డుల వారిగా శుక్రవారం 14 నుండి 21 వరకు ఓటరు జాబితాలో సవరణకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోపు అభ్యంతరాలను స్థానిక కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# ఏచూరి మరణం.. పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు

**-సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి




సీతారాం ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఎమర్జెన్సీ సమయంలో హక్కుల కోసం బలంగా పోరాడారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ప్రతీ అడుగు పేదలు, పీడితులు, కార్మికుల పక్షాన వేశారని తెలిపారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి సమతా సైనిక దళ్ పక్షాన సానుభూతి వ్యక్తం చేశారు.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**- సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**- పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కృతజ్ఞతలు**

**- త్వరగా తన ప్లాంటు నిర్మాణం చేయాలని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 13 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం నియోజకవర్గం ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డి కి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేసిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62. 5 మెగావట్ల బి- థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొదలయ్యాయి. ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో గత నెల 31న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు. పాత ప్లాంటు స్థానంలో 1లి 800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు, ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది. దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం, నీరు, బొగ్గు, రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు. ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రామగుండం లో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కలసి కోరారు. రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు. మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్, ఫిజియోథెరపీ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పెంటపాడు రూరల్ మండలంలో ఆరున్నర కోట్లతో అభివృద్ధి

## – ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పెంటపాడు తాడేపల్లిగూడెం రూరల్ మండలాల్లో 6:30 కోట్లతో గ్రామాల్లోని రోడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని తాడేపల్లిగూడెం శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలంలోని కే పెంటపాడు, ఉమామహేశ్వరం, యానాలపల్లి గ్రామాల్లో వివిధ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలతో సంబంధం లేకుండా ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నిధులు నేను తీసుకు వస్తాను నాకు సహకారం ఇవ్వండి అంటూ కూటమి నాయకులతో పాటు ప్రతిపక్ష నాయకులను ఆయన కోరారు. ఎవరు అడ్డు వచ్చినా అభివృద్ధిని మాత్రం ఆపలేరని పంచాయతీల అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాం అన్నారు. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే 2014 నుండి 2019 వరకు గృహ నిర్మాణాలకు ఇచ్చిన హామీ ప్రకారం నిధులను ఖాతాదారులకు అందించేందుకు కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగికరించారని అప్పట్లో ఎకౌంట్లో ఒక రూపాయి జమ అయిన వారందరికీ అతి త్వరలోనే తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో మూడున్నర కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరను ఉంది అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, పెంటపాడు మండల జనసేన పట్టణ, మండల అధ్యక్షులు పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, తెలుగుదేశం నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పాలూరి వెంకటేశ్వరరావు, తోట రాజ, కాళ్ళ గోపికృష్ణ, మద్దాల మణికుమార్, కొనకల్ల హరినాథ్, దాసర హైమావతి, దత్తు ప్రసాద్ మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేతలకు ఊరట

**విజయవాడ :** తెలుగు దేశం ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ లీడర్లు దేవినేని అవినాష్, జోగి రమేష్, తలశిల రఘురామ్, నందిగమ సురేష్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. వాళ్లకు ముందస్తు బెయిల్ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. విచారణకు సహకరించాలని ఆదేశించింది. పాస్‌పోర్టులను కూడా విచారణ అధికారులకు అప్పగించాలని సూచించింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎంపీ నందిగమ సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన గుంటూరు సబ్‌జైలులో ఉన్నారు. ఆయన్ని ఈ మధ్యే వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఆయనకి కూడా ఈ కేసులో ఊరట లభించింది. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల మంజూరు చేసిన వారిలో నందిగమ సురేష్ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వివిధ కోర్టుల్లో వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. సెప్టెంబర్ నాలుగో తేదీని ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించిన ఏపీ హైకోర్టు వారి పిటిషన్‌లు కొట్టేసింది. దీంతో వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన వేళ..సుప్రీకోర్టుకు వెళ్లే వరకైనా పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కూడా రిక్వెస్ట్ పెట్టారు. కానీ కోర్టు వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. అప్పటికే తీర్పు వెల్లడించేసినందున ఇకపై తీర్పులో మార్పులు చేర్పులు చేయడం కుదరదని చెప్పేసింది. కోర్టులో ప్రతికూల నిర్ణయం రావడంతో వెంటనే దాడి కేసులో నిందితులుగా ఉన్న వారంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి సెల్‌ఫోన్‌లు కూడాస్విచ్ఛాఫ్ చేసి పెట్టారు. వీళ్ల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపిన పోలీసులు శాఖ ఒక్కొక్కరి ఆచూకీ గుర్తించే పనిలో పడింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో తలదాచుకుంటున్న వైసీపీ మాజీ ఎంపీ నందిగామ సురేష్ ను అరెస్టు చేశారు. ఆయనతోపాటు మరో వైసీపీ లీడర్‌ను కూడా అరెస్టు చేశారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న వేళ సుప్రీంకోర్టు వారికి ఊరట ఇస్తూ తీర్పు వెల్లడించింది.

దీంతో ఏ క్షణమైనా నేతలు బయటకు వచ్చే అవకాశం ఉంది. మరో కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇలాంటి కేసులోనే ఇరుక్కున్నారు. చంద్రబాబు ఇంటిపైకి దండెత్తారు. ఈ కేసులో జోగి రమేష్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో అరెస్టు ఖాయమని భావించిన జోగి ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉంటూ వచ్చారు. ఇప్పుడు ఆయనకి కడా సుప్రీం కూడా బెయిల్ మంజూరు చేసింది.

# బస్సు కింద పడి చిన్నారి మృతి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో శుక్రవారం ఘోర విషాదం జరిగింది. ఐదేళ్ల చిన్నారి స్కూల్ బస్సు కింద పడి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల దుండిగల్ పీఎస్ పరిధిలోని మల్లంపేట్‌లో గల ఒక్‌లీఫ్ స్కూల్ బస్సు ప్రమాదంలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ మహన్విత (5) పై నుంచి స్కూల్ బస్సు వెళ్లడంతో ఈ దారుణం జరిగింది. గమనించిన స్కూల్ యాజమాన్యం వెంటనే చిన్నారిని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. బస్సు నుంచి జారి పడి చిన్నారి మృతి చెందినట్లు స్కూల్ యాజమాన్యం పాప తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.స్కూలుకు చేరుకున్న చిన్నారి తల్లిదండ్రులు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నీటితో పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. అయితే, బస్సు డ్రైవర్‌ను అక్కడి నుంచి పంపించేశారని.. కేసును తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని చిన్నారి బంధువులు ఆరోపించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నా ఇల్లే క్యాంప్ ఆఫీస్- పవన్

**విజయవాడ :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యామ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తనకు కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసి తిరిగి ఇచ్చేస్తున్నారు. ఆఫీస్‌లోనే ఇప్పటి వరకు తను బస చేస్తున్న బిల్డింగ్‌నే క్యాంపు కార్యాలయంగా మార్చుకోనున్నారు. విజయవాడలోని ఇరిగేషన్ భవన్‌ను డిప్యూటీ సీఎంగా, కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ క్యాలణ్‌కు ప్రభుత్వం కేటాయించింది. అక్కడే వరుస సమీక్షలు అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు అక్కడ సమస్యలు ఎదురవుతున్నట్టు ఫిర్యాదులు రావడంతో ఆ కార్యాలయాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటి వరకు పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంగా ఉన్న భవనానికి వెనుకాలే కోర్టుల సముదాయం ఉంది. అందుకే అక్కడకు వెళ్లి వచ్చే వారికి పవన్ కల్యాణ్ రాకపోకలతో ఇబ్బందిగా మారుతుందని ఫిర్యాదులు అందాయి. పవన్ వచ్చి వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిలిపేయడం, అధికారుల రాకపోకలతో కూడా కోర్టులకు వెళ్లే వచ్చే వాళ్లకు ఇబ్బందులు తప్పడం లేదని ఆయన దృష్టికి వచ్చింది. ప్రజలు పడుతున్న ఇబ్బంది గమనించిన పవన్ కల్యాణ్ ఆ భవనాన్ని ఖాళీ చేయాలని భావించారు. గత కొద్ది రోజులుగా పార్టీ దగ్గర ఉన్న తను బస చేసే బిల్డింగ్‌లోనే సమీక్షలు నిర్వహించారు. ఇకపై దాన్నే క్యాంపు కార్యాలయంగా మార్చుకోవాలని చూస్తున్నారు. అందుకే అధికారికంగా తనకు కేటాయించిన భవనాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారు. తనకు ఆ భవనాన్ని కేటాయించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞత చెప్పారు.మంగళగిరిలో జనసేన కోసం ఐదు అంతస్తుల ఆఫీస్ కడుతున్నారు. ఇప్పటికే నిర్మాణం శరవేగంగా సాగుతోంది. మొదటి రెండు అంతస్తులు మరింత వేగంగా పూర్తి చేసి అందులోకి త్వరలో వెళ్లిపోవాలని చూస్తున్నారు. ఈ లోపు తాత్కాలిక క్యాంపు కార్యాలయంగా తను బస చేసే బిల్డింగ్‌ను వాడుకోనున్నారు. ఇప్పటికే జనసేనకు సంబంధించిన కార్యక్రమాలన్నీ అదే బిల్డింగ్‌లో జరుగుతున్నాయి. ఇకపై దాన్నే అధికారి క్యాంపు కార్యాలయంగా మార్చుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ తెలిపారు.

# బోట్లను కట్ చేసేందుకు నానా తంటాలు

**విజయవాడ :** ప్రకాశం బ్యారేజ్ గేట్ల దగ్గర ఇరుక్కుపోయిన బోట్ల తొలగింపు బిగ్ ఛాలేంజ్‌గా మారింది. బోట్ల తొలగింపు ప్రక్రియ నిపుణుల నైపుణ్యానికి సవాల్ విసురుతోంది. డైవింగ్ టీమ్‌లు, అండర్ వాటర్‌లో కటింగ్ ఎక్విప్‌మెంట్లు, స్పెషలిస్టులు అంతా పదుల సంఖ్యలో యాక్షన్‌లోకి దిగి తీవ్రంగా శ్రమిస్తున్నా? బోట్ల తొలగింపు క్లిష్టంగా మారింది. ఎయిర్ బెలూన్లు పెట్టి బోట్లను పైకి తేవాలని భావించారు కానీ వాటర్ లెవల్ తగ్గిపోవడంతో అదీ కూడా సాధ్యం కాలేదు. దీంతో అండర్ వాటర్ ఆపరేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. దాదాపు 12 అడుగుల నీటి లోపలకు వెళ్లి పడవలను స్కూబా టీం గ్యాస్ కట్టర్లతో కత్తిరిస్తోంది. మొత్తం కత్తిరిస్తే ముక్కలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుంది. ముందు ఒక్కొక్క పడవ 40 టన్నులు ఉంటుందనుకున్నారు. కానీ ఒక్కొక్క పడవ 60 నుంచి 65 టన్నుల బరువు ఉంటుందని నిపుణులు అంచనా వేశారు. ఇంత భారీ పడవను కట్ చేసేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.బోట్ల తొలగింపునకు ముందే ఇంజనీర్లు ప్రణాళికలు రూపొందించారు. ప్లాన్‌లో భాగంగా బోట్లను క్రేన్ ద్వారా లిఫ్ట్ చేయాలని ప్రయత్నించినా సాధ్య పడలేదు. ఇక చేసేది లేక అధికారులు ఆ బోట్లను ముక్కలు చేసే పనిని వేగవంతం చేశారు. అయితే బోట్లు చాలా దృఢంగా ఉండటంతో కొంతమేర మాత్రమే కట్ చేయగలిగారు. పడవ చుట్టుకొలత 40 మీటర్ల వరకు ఉందని అంచనా వేశారు. నీటి లోపల బోట్లకు అడ్డంగా భారీ ఇనుప గడ్డర్లు ఉండటంతో పనులు చాలా స్లోగా సాగుతున్నాయి. పడవ అడుగు భాగం మూడు లేర్లుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ ప్రక్రియ మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.ముందు ఒక బోటును కట్ చేయడం అయిపోయాక ఆ ముక్కలను భారీ క్రేన్లతో బయటకు వెలికి తీసి.. మరో రెండు పడవల కోతను మొదలుపెడతామని అధికారులు చెబుతున్నారు. ఈ బోట్ల తొలగింపు ప్రక్రియను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలిస్తున్నారు. అండర్ వాటర్ ఆపరేషన్ కొనసాగుతోతుందని తెలిపారు. కాకినాడ నుంచి బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులుని తీసుకొస్తున్నామని తెలిపారు.ఒక్క బోటు ఖరీదు రూ.50 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఇంత విలువైన పడవలు తమవేనని ఎవ్వరూ ముందుకు రాకపోవడం అనుమానాలకు తావిస్తోందని అధికారులు తెలిపారు. ఈ బోట్లను తొలగించేందుకు, ధ్వంసమైన కౌంటర్ వెయిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# విమోచనమా... ప్రజాపాలనమా...

**హైదరాబాద్ :** తెలంగాణలో అరాచక పాలనతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి, ఎంతోమంది ప్రాణాలను బలిగొన్న రాజాకారులను తరిమికొట్టిన గడ్డ తెలంగాణ. ఈ పోరాటంలో ఎంతో మంది అసువులుబాశారు. వారిని స్మరించుకునేందుకు తెలంగాణ విమోచన దినాన్ని జరుపుతున్నారు. అయితే గత పదేళ్ళుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండి తెలంగాణ విమోచన ఉత్సవాలకు దూరంగా ఉంది. అయితే భారతీయ జనతా పార్టీ మాత్రం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తూ వచ్చింది.తెలంగాణ విమోచన దినాన్ని గత రెండేళ్ల నుండి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు బీజేపీ నేతలు. నిజాం పాలన అదే విధంగా వారి వికృత చేష్టలు వెల్లగడుతూ ప్రత్యేక స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. వారి పాలన ఏ విధంగా ఉందనేది అద్దం పట్టే విధంగా ఆ ఫోటో ఎగ్జిబిషన్ లో కనిపించేది. అయితే గత పదేళ్ల నుండి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఉత్సవాలకు దూరంగా ఉండటంతో బీజేపీ ఆధ్వర్యంలోనే జరిపించారు. అయితే ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం జరపాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అన్ని జిల్లాలో ఏర్పాట్లు చేయాలని సర్క్యులర్ జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకంగా జిల్లాకు ఇంచార్జ్‌లుగా మంత్రులను నియమించారు.తెలంగాణలో ప్రజా పాలన నడుస్తోంది. మా ప్రభుత్వం అందరితో కలిసి అభివృద్ధి కోసం పాటు పడతాం. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చ జరుగుతుంది. ఇప్పటికే సెప్టెంబర్ 17 ను ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదీ ఆసక్తికరంగా మారింది.

# కౌశిక్ రెడ్డిని పార్టీ వాళ్లు రెచ్చగొడుతున్నారు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ కెపాసిటీ ఎంతో మాకు తెలుని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ నివాసానికి వెళ్లిన దానం.. అక్కడే మీడియాతో మాట్లాడారు. కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని, ఆయనను ఆ పార్టీ నేతలు కావాలనే రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.కౌశిక్ రెడ్డి రెచ్చిపోయి గాంధీ ఇంటి మీద జెండా ఎగరవేస్తానని రెచ్చగొటే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. హరీశ్ రావు కూడా దీనిని ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. కౌశిక్ రెడ్డి ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొడుతున్నారని, ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ నిర్ణయమా? లేదా కౌశిక్ రెడ్డి వ్యక్తిగతమా? అని ప్రశ్నించారు. ఒకవేళ ఆయన వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు అయితే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వ్యాఖ్యానించారు.కాగా, కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని అరెకపూడి గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేరుకున్నారు. తనను బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు గాంధీ ఆహ్వానించడంతోనే వచ్చినట్లు, ఓ సహచర ఎమ్మెల్యేగా వెళ్లినట్లు దానం వెల్లడించారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌ను గాంధీ ఇంటికి వెళ్లేందుకు అనుమతించడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసరగా.. రెండు పార్టీల మధ్య యుద్ధం మొదలైంది. మొదట కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన అరెకపూడి గాంధీ ఇంటిపై జెండా ఎగరవేస్తానని చెప్పడంతోనే గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇందులో భాగంగానే, దానం నాగేందర్ బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇల్లే దొరికిందా? అన్నారు. గాంధీ నివాసంలో బీఆర్ఎస్ సమావేశం పేరిట ఆయనను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అగ్రనేతల అండతో రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారన్నారు. చీర, గాజులు చూపించి వ్యాఖ్యలు చేయడం ఏంటని, మహిళలు త్వరలోనే కౌశిక్ రెడ్డికి తడాఖా చూపిస్తారన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటోందని విమర్శలు చేశారు. తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలు మొత్తం సీనియర్లని దానం పేర్కొన్నారు. తాను కూడా హైదరాబాద్ వాడినని, ఒక్క పిలుపుతో బీఆర్ఎస్ లీడర్ల అందరి ఇళ్లను బ్లాక్ చేయగలమన్నారు.ఈ విషయంపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, ఇది బీఆర్ఎస్, గాంధీకి యుద్ధం కాదని వెల్లడించారు. కౌశిక్ రెడ్డి ఇంటికి వస్తానని సవాల్ విసిరి రాలేదని, అందుకే నేను వెళ్లానన్నారు. పార్టీ నాయకులు గుర్తించాలని, కావాలనే ప్రాంతీయ విభేదాలు తీసుకొస్తున్నారన్నారు. ఇలాంటి నాయకులు పార్టీలో ఉంటే మరింత మంది బయటకు వెళ్లే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీతో పాటు కేసీఆర్ అంటే గౌరవం ఉందన్నారు. వ్యక్తిగతంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నారని, అతనికి, నాకు మాత్రమే యుద్ధమన్నారు.

# కేదార్ నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు

**డెహ్రాడూన్ :** ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్‌లో తెలుగు యాత్రికులు చిక్కుకున్నారు. ఈ నెల 11 నుంచి వారు అక్కడే చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారు. ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా దాదాపు 18 మంది వెళ్లగా.. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగుపయనమయ్యారు. నలుగురు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడగా కేదార్‌నాథ్ – బద్రీనాథ్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

దీంతో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరు, విజయనగరానికి చెందిన ఇద్దరు యాత్రికులు కేదార్‌నాథ్‌లోనే ఉండిపోయారు. ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ హెలికాప్టర్ సర్వీసులు నిలిపేశారు. ఈ క్రమంలో వర్షాలు, తీవ్ర చలితో ఇబ్బందులు పడుతున్నారు.అటు, కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులతో టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. అధికారులతో మాట్లాడామని.. ధైర్యంగా ఉండాలని చెప్పారు. యాత్రికుల ఇబ్బందులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌తో కలిశెట్టి మాట్లాడారు. వారిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు. యాత్రికులు పలువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని.. వారిని హెలికాప్టర్‌లో తరలించాలని కోరారు.

# వరసిద్ధి వినాయక స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి సెప్టెంబర్ :** శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం తరపున కాణిపాక వినాయక స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు వీరికి పూతలపట్టు శాసనసభ్యులు మురళి మరియు ఆలయ అధికారులు స్వాగతం పలికారు.ఈ సందర్బంగా బొజ్జల సుదీర్ రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం ఆలయాల అభివృద్ధి కొరకు శ్రీకాళహస్తిశ్వరాలయం నుంచి సహాయ సహకారం ఉంటుందని బొజ్జల సుదీర్ రెడ్డి తెలిపారు

# ఏపీ నిట్‌లో ఘనంగా స్వచ్ఛతా పక్వాడ



**తాడేపల్లిగూడెం :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్ )లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లబ్, ప్రయత్నం క్లబ్, టాస్క్ ఫోర్స్ క్లబ్, బృందావనం క్లబ్ లు సంయుక్తంగా స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించాయి. ఏపీ నిట్ ఇన్చార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణంలోని అకడమిక్ భవనాలు, క్యాంటీన్, ఇండోర్ స్టేడియం, నిట్ ముఖద్వారం పరిసరాలలోని ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని విద్యార్థులు తొలగించి శుభ్రం చేశారు. ముందుగా పరిపాలనా భవనం నుంచి నిట్ తూర్పు ముఖద్వారం వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై అవగాహనను కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సాస్ అసిస్టెంట్ లు డాక్టర్ శ్రీనివాస్, సంధ్యారాణి, క్లబ్ కార్యదర్శులు బి.తరుణ్, జగదీష్, మల్లికార్జున్, ఎం.సాయి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంకు రూ.1.15లక్షల వెండి గిన్నెల వితరణ



**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా ఉత్సవాలకు వాడుకునేందుకు రూ.1.15లక్షల విలువ చేసే వెండి గిన్నెలను శ్రీకాళహస్తికి చెందిన మదన్మోహన్ నాయుడు అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు, వేదపండితులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# మర్డర్ కేసు ఛేదన..
# మత్తువదలరా-2

కొనసాగింపు సినిమాలకు, ఫ్రాంఛైజీలకు తెలుగు చిత్రసీమ బాగా అలవాటుపడిపోయింది. ఆ కోవలో రూపొందిన చిత్రమే మత్తు వదలరా2. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీ సింహా కథానాయకుడిగా మత్తు వదలరాతో పరిచయమై మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆ చిత్రానికి కొనసాగింపుగా అదే బృందం చేసిన ప్రయత్నమే మత్తువదలరా2. డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో బాబూ మోహన్ (శ్రీసింహా), యేసు (సత్య) ఎన్నో పాట్లు పడి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా చేరతారు. కిడ్నాప్ కేసుల్ని ఛేదించి, నిందితుల్ని పట్టుకోవడంలో ఆరితేరిపోతారు. ఆ క్రమంలోనే చేతివాటం ప్రదర్శిస్తూ కొద్ది మొత్తంలో డబ్బు తస్కరిస్తూ ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా కొంచెం కొంచెం సంపాదన ఎంత కాలమని, కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలని ఓ నిర్ణయానికొస్తారు. ఆ సందర్భంలోనే ఓ కిడ్నాప్ కేసు వస్తుంది. రూ.2 కోట్లు లావాదేవీలతో ముడిపడిన కేస్ అది. ఆ కేసును ఛేదించి, దాంతో సంబంధం ఉన్న రూ.2 కోట్లు సొంతం చేసుకుకోవాలనే వ్యూహంతో రంగంలోకి దిగుతారు. కానీ, అనూహ్యంగా కిడ్నాప్‌నకు గురైన యువతి వీళ్ల కారులోనే శవమై తేలుతుంది. వీళ్లే కిడ్నాప్ చేశారనే రుజువుతో కూడిన ఓ వీడియో కూడా బయటికొస్తుంది. మరింతకీ ఆ హత్య చేసిందెవరు? ఈ కేస్ నుంచి బాబు మోహన్, యేసు బయట పడ్డారా? లేదా? డబ్బు సంపాదించాలనే వీళ్ల కోరిక నెరవేరిందా అన్నదే చిత్ర కథ. కొనసాగింపు చిత్రం అనగానే అంతకుముందు వచ్చిన సినిమాతో పోల్చి చూడటం మొదలవుతుంది. అయితే కథ, కథనాల పరంగా మెరుపులు లేకపోవడం ఈ సినిమాకి ప్రధాన లోపం. తొలి సినిమా తరహాలోనే బాబూ మోహన్, యేసుదాసుకి డబ్బుపై ఆశ పుట్టడం, తస్కరణ కోసం ప్లాన్ చేయడం, తీరా కథ అడ్డం తిరిగి సమస్యల్లో చిక్కుకోవడం, వాటినుంచి బయట పడేందుకు పడే పాట్లు, ఆ పాట్లు పుట్టించే హాస్యం. ఇదే మత్తువదలరా2 కూడా. తొలి సినిమాలోని 'ఓరి నా...' సీరియల్ ఇందులోనూ కొనసాగుతుంది. కాకపోతే, ఈసారి రచనలో బలం లేకపోవడంతో తొలి సినిమా స్థాయిలో సహజంగా, ఆ మోతాదులో హాస్యం పండదు. డెలివరీ ఏజెంట్స్ కాస్త స్పెషల్ ఏజెంట్స్ ఎలా అయ్యారో, వాళ్ల తస్కరణ ఈసారి ఎలా సాగుతుందో చూపిస్తూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఆ సన్నివేశాలన్నీ నవ్వుల్ని పంచుతాయి. రూ.2 కోట్లతో ముడిపడిన కిడ్నాప్ వ్యవహారం నుంచే కథలో డ్రామా మొదలవుతుంది. ఊహించని విధంగా ఆ కిడ్నాప్ కేసు ప్రధాన పాత్రధారుల మెడకు చుట్టుకోవడం, దాన్నుంచి వాళ్లు బయట పడేందుకు చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు కథకి మంచి మలుపునిస్తూ ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతాయి. హత్య కేసు నుంచి ఆ ఇద్దరూ ఎలా బయట పడతారన్నది ద్వితీయార్థంలో కీలకంగా మారుతుంది. తాము ఆ కేసులో ఎలా ఫ్రేమ్ అయ్యామో ప్రధాన పాత్రధారులు కనుక్కుంటూ, అసలు సూత్రధారులెవ్వరో కనిపెట్టే క్రమం సినిమాని ఓ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా మార్చేసింది. ఆ క్రమంలో కామెడీ మోతాదు తగ్గిపోయినట్టు అనిపిస్తుంది. మొత్తంగా వన్ లైనర్స్‌తో కూడిన పంచ్‌లు, సత్య చేసే అల్లరి, ట్రెండీ డైలాగ్స్, అగ్ర తారల సినిమాలకి సంబంధించిన రెఫరెన్సులు సినిమాని సందడిగా మార్చేశాయి. ఈ తరహా చిత్రాల్లో చమత్కారాన్ని ఆస్వాదించాలి కానీ, తర్కం గురించి ఆలోచించకూడదు.కాల భైరవ సంగీతం చిత్రానికి ప్రధాన బలం. కెమెరా, ఎడిటింగ్ విభాగాలూ చక్కటి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు రితేష్ రాణా మార్క్ సంభాషణలు నవ్విస్తాయి. కథనం పరంగానే పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

## కరణ్ సలహాతో
# తెలుగులోకి జాన్వీ ఎంట్రీ



శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీకపూర్ వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకున్నారు. అయితే ఈ అమ్మడు టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ స్టార్ దర్శకనిర్మాత ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో ఎంతో మంది నటీనటులు వారి కెరీర్ గురించి కరణ్ జోహర్ సలహాలు తీసుకుంటూ ఉంటారని టాక్. అలానే జాన్వీకి కూడా కరణ్ ఓ సూచన చేశారట. బీటౌన్‌లో తొలి అవకాశం అందుకున్న తర్వాత జాన్వీ తమిళ, తెలుగులో ఛాన్స్‌లు వచ్చాయని దీంతో ఆమె కోలీవుడ్.. టాలీవుడ్‌లలో దేన్ని ఎంచుకోవాలో కరణ్‌ను సలహా కోరినట్లు సమాచారం. ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తే తెలుగులో మంచి ఛాన్స్‌లు వస్తాయని కరణ్ ఆమెతో చెప్పారట. దీంతో జాన్వీ వెంటనే 'దేవర'ను ఓకే చేసేశారు. కరణ్ సలహా ఈ భామకు కలిసొచ్చినట్లే ఇక్కడ స్టార్ హీరో సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఎన్టీఆర్‌తో సినిమా చేస్తుండగానే మెగా హీరో రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేశారు. నానితో కూడా ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తల వస్తున్నాయి. బీటౌన్‌లో జాన్వీ ఇప్పటి వరకు చిన్న హీరోల సినిమాల్లోనే నటించారు. కానీ, తెలుగులో మాత్రం తొలి సినిమానే ఎన్టీఆర్‌తో ఆడిపాడనున్నారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌కు పోటీ ఇవ్వలేని జాన్వీ.. ఇక్కడ మాత్రం టాప్ లిస్ట్ హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దేవర'లో ఇప్పటి వరకు రిలీజైన పాటల్లో జాన్వీ అందానికి, డ్యాన్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా రిలీజైన 'దావుదీ..' సాంగ్‌లో ఎన్టీఆర్‌తో సమానంగా డ్యాన్స్ వేసిందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు.

# డబ్బింగ్‌లో చెప్పి..డైలాగ్ నడిపించా

**- ఛత్రపతి చిత్రీకరణపై ప్రభాస్**



పాన్ ఇండియా స్టార్‌గా వరుస సినిమాలతో అలరిస్తున్నారు ప్రభాస్. ఇటీవల ఆయన నటించిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ కటౌట్‌ను సరిగ్గా వాడుకున్న దర్శకుల్లో ఎస్.ఎస్.రాజమౌళి ఒకరు. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఛత్రపతి' మంచి విజయాన్ని అందుకుంది. ఇక 'బాహుబలి' సినిమాల గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభాస్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన 'ఛత్రపతి' చిత్రీకరణలోనూ ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. బాజీరావును చంపేసిన తర్వాత ప్రభాస్ అతడి శవాన్ని ఈడ్చుకెళ్లి రాజకీయ నాయకుడైన అప్పలనాయుడు (కోట శ్రీనివాసరావు)కు వార్నింగ్ ఇస్తాడు. ఆ తర్వాత అక్కడి నుంచి బయటకు వచ్చి ప్రజల కోసం పోరాటం చేస్తానని చెబుతాడు. అయితే, అప్పుడు సెట్‌లో ప్రభాస్ డైలాగ్‌లే చెప్పలేదట. కేవలం పెదవులు మాత్రమే కదిపారట. ఇంటర్వెల్ షాట్‌లో జనాన్ని ఉద్దేశించి మాట్లాడాలి. ఒకపక్క వర్షం. పైగా చలి. రాజమౌళి దగ్గరకు వెళ్లి 'డార్లింగ్ డైలాగ్ గట్టిగా చెప్పలేను. సైలెంట్‌గా చెబుతాను' అని అనడంతో జక్కన్న కూడా ఓకే అన్నారు. ఆ షాట్‌లో కేవలం పెదాలు కదిపానంతే. అక్కడున్న వాళ్లకు నేను ఏ చేస్తున్నానో అర్థం కాలేదు. షాట్ ఓకే అయిపోయింది. జనం ఉంటే ఎందుకో సైలెంట్ అయిపోతా. 'మిస్టర్ పర్‌ఫెక్ట్' చేస్తున్నప్పుడు కూడా విశ్వనాథ్‌గారు సెట్‌లో ఉండగా ఇలాగే సైలెంట్‌గా డైలాగ్‌లు చెప్పేవాడిని. ఆయన పిలిచి 'ఇలా అయితే ఎలా? ఓపెన్‌గా డైలాగ్ చెప్పాలి. మరీ అంత సిగ్గుపడితే ఎలా?' అన్నారు. నాతో పనిచేసిన దర్శకులు అందరూ రాజమౌళిని తిట్టుకుంటారు. 'ఆయన వల్లే నువ్వు ఇలా చెబుతున్నావు'(నవ్వులు) అని అనేవారు' అంటూ ప్రభాస్ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో అలరిస్తున్నారు. మారుతీ దర్శకత్వంలో 'ది రాజా సాబ్' శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి దీన్ని తీర్చిదిద్దుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940 దశకంలో జరిగే కథ అని కాన్సెప్ట్ పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. ఇమాన్వీ ఎస్మాయిల్ కథానాయిక. ఇటీవల చిత్రీకరణ మొదలైంది. దీంతో పాటు 'కల్కి2', 'సలార్2' చేయాల్సి ఉంది. మంచు విష్ణు 'కన్నప్ప'లోనూ అతిథి పాత్రలో ప్రభాస్ మెరవనున్నారు.



## హాలీవుడ్ ఈవెంట్‌లో
# దేవర ప్రదర్శన

**- అభిమానుల్లో జోష్ పెంచిన వార్త**

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర'భారీ అంచనాల మధ్య 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. హాలీవుడ్‌లో జరగనున్న ఓ ఈవెంట్లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్‌లో జరగనున్న అతిపెద్ద జానర్ ఫిల్మ్ ఫెస్టివల్ 'బియాండ్ ఫెస్ట్'లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ ఈవెంట్ జరగనుంది. సెప్టెంబర్ 26 సాయంత్రం ఈజిప్టియన్ థియేటర్‌లో ఈ సినిమాను హాలీవుడ్ ప్రేక్షకులు, ప్రముఖులు దీన్ని వీక్షించనున్నారు. దీనికోసం ఎన్టీఆర్ సెప్టెంబర్ 25న అమెరికా వెళ్లనున్నారని సినీవర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంబరపడుతున్నారు. తాజాగా దీని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'దేవర' విజువల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. చివరి 40 నిమిషాల సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్‌లోనే పలు రికార్డులు సొంతం చేసుకుంది. నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.